

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 03 - మార్చి - 2025



# సంతానలేమి పట్టిపీడిస్తున్న సమస్య...



**కోనసీమ బ్యూరో (మండపేట ), మార్చి ,02, ( ప్రభాతవార్త ) :** మారుతున్న జీవన శైలి విధానం లో పెళ్లిళ్ళు ఆలస్యం అవుతుండటం తో యువతి యువకుల్లో సంతాన లేమి సమస్య ఎక్కువగా వుందని అనపర్తి సి డి ఆర్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ కె.బాంధవి పేర్కొన్నారు.మండపేట సత్యశ్రీ రోడ్డు లోని లయన్స్ క్లబ్ కమ్యూనిటీ హాల్ వద్ద ఉచిత సంతాన సాఫల్యత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. అనపర్తి సి డి ఆర్ హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.బాంధవి, సునీల్ పాల్గొని స్కానింగ్, రక్త పరీక్షలు వంటి వైద్య సేవలు అందించారు. పలువురికి సంతానం సాఫల్యానికి తీసుకోవలసిన సూచనలను, జాగ్రత్తలను వివరించారు. సంతాన ఉత్పత్తి సమస్య ప్రస్తుత రోజుల్లో ఎక్కువగా కనబడుతుందని పేర్కొన్నారు. ఇది కేవలం ఆడవారిలోనే కాకుండా మగవారిలో కూడా ఉందని అన్నారు. దీనికి ప్రధాన కారణం వారి ఆహారపు అలవాట్లేనని అన్నారు. మద్యం సేవించడం, పొగ త్రాగటం వంటి అలవాట్ల వల్ల కూడా సంతానోత్పత్తిపై ప్రభావం పడుతుందని ఆమె అన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరు యోగ, వ్యాయామం, చేయడం వంటి అలవాట్లు తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. ఈ వైద్య శిబిరంలో 50 మందికి పరీక్ష నిర్వహించినట్లు బాంధవి సునీల్ తెలిపారు. అనంతరం లయన్స్ క్లబ్ సభ్యులు వైద్య సేవలు అందించిన డాక్టర్ బాంధవి, డాక్టర్ సునీల్ రెడ్డికి శాలువా, మెమొంటోలు అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీల్ కుమార్ రెడ్డి , లైన్స్ క్లబ్ కార్యక్రమ నిర్వాహకులు చక్కా రాంబాబు, ప్రెసిడెంట్ చిలుకూరి బాపిరాజు, సెక్రటరీ ఎల్ వీ నాగేంద్రబాబు, ట్రెజరర్ చెన్న రాంబాబు, గుండు తాతరాజు, వెల్ల వీరభద్రరావు, తదితరులు పాల్గొన్నారు.


# వైభవంగా స్వామి వారి కళ్యాణం..



భూ వరాహ హెూమం...
పవిత్ర జల కలశాల తో శోభాయాత్ర...
ఉత్తర ప్రదేశ్ డిజిపి కి సత్కారం...

**కోనసీమ బ్యూరో (మండపేట ), మార్చి ,02, ( ప్రభాతవార్త ) :** మండపేట మండలం ఆర్తమూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి 17వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు ఆదివారం ఉదయం నిత్య పూజలు దర్శనాలు నిర్వహించారు. అనంతరం ఇల్లు ఉద్యోగాలు కోసం ప్రత్యేకంగా భూ వరాహ హెూమం నిర్వహించారు. కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం కార్యదర్శి సత్తి వీర్రెడ్డి ప్రత్యేకంగా సేకరించి సమర్పించిన తిరుమలలోని పవిత్ర తీర్థ జలాలను 400 మంది మహిళలు సుగంధ పంచామృత భరిత సహస్ర కలశాలతో గ్రామంలో శోభయాత్ర నిర్వహించారు. స్వామివారికి ఉభయ దేవరులకు అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి వారికి విశేషాలంకరణ బంగారు పుష్పాలతో పుష్పార్చన చేశారు. సాయంత్రం స్వామివారి కల్యాణ మండపంలో శాస్త్రోక్తంగా ఎదుర్కోలు ఉత్సవాన్ని నిర్వహించారు. అనంతరం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధి నుంచి అర్చక స్వామీలు నేరుగా తీసుకువచ్చిన 24 మూరల మెయిల్ చాట్ పట్టు శేష వస్త్రాన్ని అర్తమూరు వెంకటేశ్వర స్వామి వారికి సమర్పించారు. ఉత్తర ప్రదేశ్ డిజిపి పిడపర్తి వెంకట రామా శాస్త్రి , నిరజ శాస్త్రి లా అభినందన సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ స్వామివారి భక్తమండలి చైర్మన్ సత్తి బుల్లి స్వామి రెడ్డి కన్వీనర్ కర్రీ బాపిరెడ్డి ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం స్వామివారి ప్రధాన యాజమాన్య దంపతులు గొలుగూరి శ్రీనివాసరెడ్డి శ్రీదేవి దంపతులు భక్త బృందం ఆద్వర్యంలో కోండూరి వెంకటరమణాచార్యులు వేద పండితుల బృందం స్వామివారి దివ్య కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రధాన భక్త ప్రతినిధి గా వేంచేసిన అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు స్వామి వారికి మంచి ముత్యాలను తలంబరాలుగా అందించారు. మరో భక్త ప్రతినిధి రాజమండ్రి కి చెందిన ప్రముఖ న్యూరో వైద్యులు పరిమి నాగసత్య ప్రసాద్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఊద్దగిరి ఆంజనేయులు, సత్తిరెడ్డి మాస్టారు, వెలగల శివారెడ్డి అధిక సంఖ్యలో భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రావులపాలెంలో ఎలక్ట్రిక్ బైక్ దగ్ధం



**రావులపాలెం,, మార్చి ,02, ( ప్రభాతవార్త ) :** రావులపాలెంలో ఆదివారం ఎలక్ట్రిక్ బైక్ దగ్ధమైన ఘటన స్థానికులను భయాందోళనలకు గురి చేసింది. పశ్చిమగోదావరి జిల్లా మార్టేరు సమీపంలోని నిగ్గుపూడి గ్రామానికి చెందిన సత్తి పెద్దిరెడ్డి తన ఎలక్ట్రిక్ బైక్ పై ఆదివారం రావులపాలెంలో బంధువుల ఇంటికి వచ్చారు. స్థానిక టీడీపీ కార్యాలయం ఎదురుగా రోడ్డుపై బైక్ నిలిపి ఉంచి షాపులోకి వెళ్లగా అంతలోనే ఇంజిన్ నుంచి మంటలు చెలరేగాయి. దీంతో స్థానికులు పరుగులు తీసారు. బైక్ లో బ్యాటరీలు పేలే అవకాశం ఉ ందడంతో బైక్ దగ్గరకి వెళ్ళి మంటలు ఆర్పే సాహసం చేయలేదు. దీంతో మంటల్లో బైక్ పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనతో పెద్దిరెడ్డి ఆందోళనకు గురి కాగా స్థానికులు ధైర్యం చెప్పారు. తక్కువ ఖర్చుతో కూడిన విద్యుత్ ఛార్జింగ్ తో నడిచే ద్విచక్ర వాహనాల వాడకం ఇటీవల కాలంలో బాగా పెరిగింది. అయితే ఈ విధంగా ఈ బైక్స్ దగ్ధం అవుతున్న ఘటనలు వినియోగదారులను హడలెత్తిస్తున్నాయి.

# గనిశెట్టి గోవిందరాజులు చిరస్మరణీయులు



**కోనసీమ బ్యూరో, మార్చి ,02, ( ప్రభాతవార్త ) :** వ్యక్తులు తమ జీవితకాలంలో చేసిన సేవలు అజరామరంగా నిలుస్తాయని మాజీ ఉప ముఖ్యమంత్రి(హెూం శాఖ)పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు.నన్నవిల్లి గ్రామంలో పితృ వియోగంతో బాధపడుతున్న అయినవిల్లి మాజీ జడ్.పి.టి.సి గంగుమళ్ళ కాశీ అన్నపూర్ణ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి,ఓదార్చారు.అన్నపూర్ణ తండ్రి గనిశెట్టి గోవిందరాజు(నానయ్యకాపు)చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన నివాళులర్పించారు.ఆనాటి తరంలో బీ.ఏ ఆనర్స్ డిగ్రీ పొంది,50 ఏళ్ళ క్రితమే ప్రభుత్వ ఉద్యోగం చేసి,కోనసీమ వ్యాప్తంగా ఎందరో ప్రజలకు ఆరోగ్య,సిద్ధాంత,వాస్తు విషయాలలో సేవలందించిన గోవిందరాజులు చిరస్మరణీయులన్నారు. ఆయన వెంట గనిశెట్టి సుబ్బారావు(కొత్తపల్లి కర్ణం), నిమ్మకాయల రాంమోహన్ రావు,గంగుమళ్ళ చంటి బాబు,గనిశెట్టి అర్జున్ కృష్ణారావు ఉన్నారు.

# కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బత్తుల



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి ,02, ( ప్రభాతవార్త ) :** రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బల రామకృష్ణ కుటుంబ సమేతంగా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని చెంత (మనవరాలు) తలనీలాలు సమర్పించారు. అనంతరం ఆ స్వామివారిని దర్శించి, చిరంజీవిని చిన్నారికి దివ్యమైన భవిష్యత్తును, ఆశీస్సులు అందజేయాలని వెంకటేశ్వర స్వామి వారికీ మొక్కులు సమర్పించారు.అలానే ఇప్పుడిప్పుడే ప్రగతి పథంలో పయనిస్తున్న రాష్ట్ర ప్రజానీకానికి రాజానగరం నియోజకవర్గం సుభిక్షంగా, సస్యశ్యామలంగా, సుపరిపాలనతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని భక్తి పూర్వకంగా కోరి, స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# వైభవంగ గుబ్బలమంగమ్మ తల్లి ఆలయ ప్రతిష్ట



**గోపాలపురం, మార్చి ,02, ( ప్రభాతవార్త ) :** కోరిన కోర్కెలు తీర్చే గుబ్బల మంగమ్మ తల్లి ఆలయ ప్రతిష్ట మహెూత్సవం ఆదివారం గోపాలపురం మండలం, గుడ్డిగూడెం గ్రామంలో ఎంతో ఘనంగా జరిగింది. గుడ్డిగూడెం, కొవ్వూరుపాడు ప్రధాన రహదారి ప్రక్కనే స్వయంభుగా వెలసిన అమ్మవారికి దాతలు ఆలయాన్ని నిర్మించారు. దింతో ఆ గ్రామ ప్రజల చిరకాల స్వప్నం సాకారం అయ్యింది. ఇదిలా ఉండగా ఈ ఆలయ ప్రతిష్టకు జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు. ఆదివారం ఉదయం 11 గంటల 20 నిమిషాల ముహుర్తానా విగ్నేశ్వరుని పూజతో ఆలయ ప్రతిష్ట, శిఖర ప్రతిష్టను వేద పండితులు ప్రారంభించారు. వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ ఏర్పాటు చేసిన హెూమం చుట్టు భక్తులు ప్రదక్షిణలు చేశారు. మరి కొంత మంది భక్తులు ఆలయం చుట్టు ప్రదక్షిణలు చేస్తూ మొక్కులు చెల్లించుకుంటూ అమ్మవారి సేవలో పరవశించారు. విచ్చేసిన భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసారు. ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధనలో ఆశేషంగా పోటెత్తిన భక్తులు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు విచ్చేసారు. అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అయితే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సిఐ నాగేశ్వర్ నాయక్ ఆధ్వర్యంలో ఎస్ఐలు సతీష్ కుమార్, సుబ్రహ్మణ్యంలు బందోబస్త్ ఏర్పాటు చేశారు.

# శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి సేవలో రైల్వే కోడూరు ఎమ్మెల్యే శ్రీధర్

**సఖినేటిపల్లి , మార్చి ,02, ( ప్రభాతవార్త ) :** డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం, అంతర్వేది శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారిని కడప జిల్లా రైల్వే కోడూరు శాసనసభ్యులు ఆరవ శ్రీధర్ దర్శించు కొనినారు. వారికి ఆలయ అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వేదాశిర్వచనం అందించారు.

# ఘనంగా ఆదిత్య స్కూలు 18వ వార్షికోత్సవం


## ముఖ్య అతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ నిషాంతి



**కోనసీమ బ్యూరో, మార్చి ,02, ( ప్రభాతవార్త ) :** అమలాపురంలోని ప్రసిద్ధ విద్యాసంస్థ ఆదిత్య స్కూల్ 18వ వార్షికోత్సవాలు మార్చి 1,2 వ తేదీలలో కామనగరువులో స్కూల్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో సభా ప్రాంగణం కిక్కిరిసింది, సాంస్కృతిక ప్రదర్శనలు, పురస్కారాల విభాగాలు, ప్రేరణాత్మక ఉపన్యాసాలతో ఈ ఉత్సవాలు చైతన్యవంతంగా సాగాయి. ఈ కార్యక్రమం ప్రారంభంలో, ప్రధాన అతిథిగా పాల్గొన్న జిల్లా జాయింట్ కలెక్టర్ నిషాంతి, అమలాపురం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి డాక్టర్ గీతిక, ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, ప్రిన్సిపాల్ రాంప్రసాద్ సహా గౌరవ అతిథులు జ్యోతి ప్రజ్వలనం చేసారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో వేదికను రంగులతో నింపారు. పారంపర్య నృత్యాలు, దేశభక్తి గీతాలు, పర్యావరణ సంరక్షణపై స్కిట్లు, ఆధునిక నృత్యాలు ప్రేక్షకులను మైమరిపించాయి. విద్యా, క్రీడా, సాంస్కృతిక రంగాలలో విశిష్ట సాధన చేసిన విద్యార్థులకు పురస్కారాలు ప్రదానం చేయబడ్డాయి. ముఖ్యఅతిథి జిల్లా జాయింట్ కలెక్టర్ నిషాంతి ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో పాటు సామాజిక బాధ్యతలను అర్థం చేసుకోవాలని అన్నారు. ఆదిత్య స్కూల్ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఇతర క్విజ్ కార్యక్రమాలలో చాలా చక్కగా తమ ప్రతిభను చూపించారంటూ, స్కూలు జ్ఞాపకాలు జీవితంలో మర్చిపోలేనివి. ప్రతీ ఒక్క విద్యార్థికీ ఒక కల ఉంటుంది. ఆ కలను సాకారం చేసుకునేందుకు ప్రతీ విద్యార్థి కష్టపడాలని, ప్రతీ విద్యార్థికి నేను చెప్పేది ఒక్కటే పెద్ద పెద్ద కలలు కనండి, వాటిని నిజం చేసుకునేందుకు బాగా కష్టపడండని అన్నారు. ఈ సందర్భంగా గమ్యంకొరకు ఎలా చేరుకోవాలో ఒక పిట్టకథను చెప్పారు. ఒక విద్యార్థి తన గురువుతో కలిసి సముద్రపు ఒడ్డున నడిచి వెళుతున్నారు. వారికి ఒక చిన్న సముద్రపు తాబేలు కనపడింది. గురువు ఆ తాబేలును సముద్రంలోకి పంపుతుండగా, విద్యార్థి అడిగాడు ఎందుకు ఒక్క తాబేలే కదా దీని వల్ల ఉపయోగం ఎమిటని, అప్పుడు గురువు చెప్పారు మనం తాబేలును చూసి నేర్చుకోవాలి. ఒక అడుగుతో తన ప్రయాణం మొదలుపెడుతుంది తన గమ్యం కొరకు కొనసాగుతుంది. మీరుకూడా దానిని ఆదర్శంగా తీసుకోవాలని గురువు చెప్పారని నీతి కథను చెప్పారు. ప్రతీ విద్యార్థికీ తల్లి తండ్రులే మొదటి గురువులు, వారు తమ పిల్లల విషయంలో ఎంతో శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు ఆదర్శంగా ఉండాలని అన్నారు. తమ పిల్లలకు సమయం కేటాయిస్తూ, వారికి సమాజంలోని మంచి చెడులను వివరిస్తూ వారితో స్నేహపూర్వకంగా మెలగాలని విజ్ఞప్తి చేసారు. ప్రతీ విద్యార్థి విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి స్కూలును నంబర్ వన్ గా నిలబెడుతున్న స్కూల్ అధ్యాపక సిబ్బందిని చైర్మన్ అభినందించారు. ప్రిన్సిపాల్ రాం ప్రసాద్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థినీ తాము తీర్చిదిద్దతున్నామని వారు తమ కుటుంబానికే కాకుండా సమాజానికి కూడా ఉపయోగ పడేలా వారిని మలుస్తున్నామని అన్నారు. స్కూలు జీవితం కేవలం విద్యకే కాకుండా, ఆటలు , పాటలు, వినోదం, విజ్ఞానం అన్నీ వారికి అందుబాటులో ఉంచి వారికి మానసిక ఉల్లాసంతో పాటుగా, శారీరక దృఢత్వం పెంపొందించేందు కృషి చేస్తున్నామని అన్నారు. తమ చైర్మన్ శేషారెడ్డి ఆద్వర్యంలో ఈ విద్యాసంస్థలు ఎంతో ఎత్తుకు ఎదిగినా, మరింత ముందుకు తీసుకు వెళ్లేందుకు అధ్యాపక బృందం కృషి చేస్తుందని అన్నారు. అనంతరం ముఖ్య అతిధులు నిషాంతి, గీతికలకు ఛైర్మన్ శేషారెడ్డి పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. రెండురోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమం స్కూల్ ప్రిన్సిపాల్ రాంప్రసాద్ ఆద్వర్యంలో జరుగగా, అమలాపురంలోని కామనగరువు స్కూలు అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# శ్రీ తలుపులమ్మ లోవకు పోటెత్తిన భక్తులు



**తుని( రౌతులపూడి), మార్చి ,02, ( ప్రభాతవార్త ) :** తుని మండలంలోని శ్రీ తలుపులమ్మ లోవ దేవస్థానంకు ఆదివారం భక్తులు పోటెత్తారు.ఆలయం తెరుచు సమయములో ఉదయం గం.6.00 ల నుండి సాయంత్రం గం.6.00 ల వరకు మాత్రమే సుమారు 15,000 మంది శ్రీ అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రసాదముల విక్రయం ద్వారా రూ 1,12,800లు,పూజా టిక్కెట్లు ద్వారారూ 68వేలు,కేశకండన టిక్కెట్లు ద్వారా రూ 11,400లు వాహనపూజలు టిక్కెట్లు ద్వారా రూ 4500లు,కాటేజీలు ద్వారారూ 34,610లు ఇతర మిసిలేనియస్ డొనేషన్లు ద్వారా రూ72,975 లు వెరసి మొత్తం రూ 3,04,285 లుఆదాయం వచ్చినదని కార్యనిర్వహణాధికారి పి.విశ్వనాధరాజు తెలిపారు.

# పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పడండి

**రాజమహేంద్రవరం, మార్చి ,02, ( ప్రభాతవార్త ) :** 2024-2025 ఆర్థిక సంవత్సరము ముగింపుకు వచ్చుచున్నందున బకాయివున్న ఆస్థిపన్ను యజమానులు వెంటనే తమ పన్నులు చెల్లించ వలసినదిగా కమిషనరు కేతన్ గార్గ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియచేసారు. మార్చి 31 2025 తేదితో ఆర్థిక సంవత్సరము ముగియునున్నదని యజమానులు బాకీ ఉన్న తమ పన్నులను చెల్లించి మౌలిక సదుపాయాలు మరియు సేవలు పూర్తి స్థాయిలో అందించేందుకు తోడ్పడాలని కోరారు.

# ఉపరాష్ట్రపతి కి స్వాగతం పలికిన సానా సతీష్ బాబు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , మార్చి ,01, ( ప్రభాతవార్త ) :** హైదరాబాద్ పర్యటనలో ఉన్న భారత ఉపరాష్ట్రపతి జగదీష్ ధన్ ఖడ్ కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూటమి ప్రభుత్వం తరపున రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన వెంట హైదరాబాద్ ఐఐటీ ని సందర్శించారు. ఆదివారం ఉదయం ఐఐటీ విద్యార్థులతో ఉపరాష్ట్రపతి భేటీ అయ్యారు.

# ఘనంగా గనిపోతురాజు విగ్రహ ప్రతిష్ట



**కోనసీమ బ్యూరో, మార్చి ,02, ( ప్రభాతవార్త ) :** చింతలూరు శ్రీనూకాంబికా అమ్మవారి దేవస్థానం అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఆలయం ఎదుట నూతనంగా నిర్మించిన గనిపోతురాజు ఆలయంలో స్వామివారి ప్రతిష్టా కార్యక్రమం ఆదివారం అంగరంగవైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం నుంచే వేదపండితులచే ప్రతిష్టాహెూమాలు, పూర్ణాహుతి, యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, కలశస్థాపన చేసి బూరెలతో కలశాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఈవో ఉండవల్లి వీర్రాజు చౌదరి, వైట్ల శేషుబాబు, అల్లంరాజు రామకృష్ణమూర్తి, గన్ని నారాయణరావు, గన్ని చిన్నబ్బి, సూరిబాబు, నామాల రాంపండు, గ్రామస్తులు, మహిళా భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం మహిళల చేత లలితా సహస్రనామపారాయణ నిర్వహించారు.

# సహజకవి వెంకట్ కు 'ఎర్రసైన్యం' సన్మానం



**అంబాజీపేట, మార్చి ,02, ( ప్రభాతవార్త ) :** ఒక్కొక్క అక్షరాన్ని ఒద్దికగా ఒడిసిపట్టి పూలమాలగా తీర్చిదిద్దినట్టు,అక్షరాల సమూహంతో అర్థమైన భావాన్ని వల్లె వేస్తూ, సరళమైన భాషలో సామాన్యులకు సైతం అర్థమయ్యేలా సామాజిక అంశాలను వివరిస్తూ సహజకవిగా పేరుగాంచిన పొలమూరి వెంకట్ ను ఎర్రసైన్యం ఘనంగా సత్కరించింది.అంబాజీపేట జయంతినగర్లో నేలపూడి వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కామ్రేడ్ నేలపూడి సూరన్న 30వ వర్థంతి సభలో స్థానిక ప్రముఖ సామాజిక సహజకవి పొలమూరి వెంకట్ కి అరుదైన గౌరవం దక్కింది. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత వార్షికోత్సవ ప్రదర్శన సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తో పాటు అంబాజీపేటకు విచ్చేసిన ఎర్రసైన్యం కామ్రేడ్ నేలపూడి సూరన్న వర్థంతి సభలో పాల్గొన్నారు. సభా కార్యక్రమాలానంతరం అంబాజీపేట జయంతి నగర్ కు చెందిన సామాజ

# సమాచార శాఖ ఉద్యోగి రాంబాబుకు ఘన సత్కారం

## పదవీ విరమణ సందర్భంగా పెద్దాపురం జర్నలిస్టుల ఆత్మీయ వీడ్కోలు



**పెద్దాపురం, మార్చి ,02, ( ప్రభాతవార్త ) :** రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖలో వీడియోగ్రఫీ అండ్ విజువల్ సూపర్వైజర్ గా సుదీర్ఘ కాలం పాటు సేవలందించిన పెద్దాపురం పట్టణానికి చెందిన చినగంధం రాంబాబును ఆదివారం పెద్దాపురం నియోజకవర్గ పాత్రికేయులు ఘనంగా సత్కరించారు. రాంబాబు సమాచార శాఖలో 32 ఏళ్ల పాటు సుదీర్ఘంగా సేవలందించారు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని మీడియాకు చేరవేయడంలో ఆయన కీలక పాత్ర వహిస్తూ పనిచేసిన ప్రతిచోట అధికారుల ప్రజాప్రతినిధుల మన్ననలు పొందారు. శ్రద్ధతో, నిబద్ధతతో విధులు నిర్వహించడం సంబంధిత శాఖలో సుదీర్ఘకాలం సేవలందించడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా రాంబాబు పేర్కొన్నారు. ఏలూరు డిపిఆర్ఓ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ ఆయన ఆదివారం పదవి విరమణ చేశారు. స్థానికుడైన రాంబాబు సుమారు 10 ఏళ్లకు పైగా పెద్దాపురం డిపిఆర్ఓ కార్యాలయంలో సేవలందించారు విలేకరులతో సత్సంబంధాలు కలిగిన రాంబాబు పదవి విరమణ సందర్భంగా నియోజవర్గ విలేకరులు రాంబాబు దంపతులను ఆదివారం ఘనంగా సత్కరించారు.


**KAKINADA MUNICIPAL CORPORATION**

**'e' PROCUREMENT NOTIFICATION**

Roc No. 42000/2025/E2, Dated:01.03.2025

Tenders invited through ap e procurement platform for 06 works with an estimated contract value of Rs. 1,00,90,563/- from the eligible contractors in the following manner.

**Six Works for an amount of 1,00,90,563/-**

Last date and time for downloading bid documents: **Dt:10-03-2025 upto 10-00 AM**

Last date and time for submission of bids: **Dt:10-03-2025 upto 10-30 AM**

Tender Inviting Authority: **Commissioner, Municipal Corporation, Kakinada Mail: kkd_mplcorp@yahoo.com, Call Centre Phone:0884-2357722**

Further details can be seen at 'e' procurement market place @ **www.apeprocurement.gov.in**

**Sd/- Smt. Bhawna,** I.A.S,
Commissioner, Municipal Corporation, Kakinada

# ప్రైవేట్ పాఠశాలల డివిజన్ కార్యవర్గం



**అమలాపురం, మార్చి ,02, ( ప్రభాతవార్త ) :** శ్రీ వాగ్దేవి పాఠశాలలో అమలాపురం డివిజన్ ప్రైవేట్ పాఠశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ సమావేశం ప్రస్తుత అధ్యక్షులు ముమ్మిడి ప్రతాప్ కుమార్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో విధ్యానిది విధ్యాసంస్థల అధినేత ఆకుల బాపన్న నాయుడు ముఖ్యఅతిది గా హాజరై నూతన కార్య వర్గాన్ని ఏకాభిప్రాయంతో ఎన్నిక చేయడం జరిగినది. వీరి నిర్ణయాన్ని రాష్ట్ర నాయకులు మట్టపర్తి సత్యనారాయణ,అమలాపురం డివిజన్ గౌరవ అధ్యక్షులు,తులిప్స్ పాఠశాల అధినేత నెల్లి రమేష్, మదర్ తెరెస్సా పాఠశాల అధినేత మంగళంపల్లి అంజి బాబు, అమలాపురం నెహ్రూ పాఠశాల అధినేత తోట నరసింహం, అల్లవరం గణపతి పాఠశాల అదినేత కంకిపాటి గణపతి,వివిద మండల నాయకులు ఏకగ్రీవంగా ఆమోదిం చారు. నూతన కార్యవర్గం లో ప్రెసిడెంట్ గా పాతూరి లక్ష్మీ శ్రీనివాస్,సెక్రెటరీ గిడ్ల రమేష్, కోశాధికారిగా శ్రీఖా కోళ్ళపు శ్రీరామ సతీష్ ఎన్నికైయ్యారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి



**మామిడికుదురు, మార్చి ,02, ( ప్రభాతవార్త ) :** కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని అమలు చేయాలని వైఎస్సార్ సీపీ మండలశాఖ అధ్యక్షుడు కొమ్ముల రాము డిమాండ్ చేశారు. పలువురు వైసీపీ నేతలు రామును ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు.కుంభ మేళాతో పాటు తీర్థ యాత్రలకు వెళ్లి వచ్చిన రామును పలువురు పార్టీ నాయకులు ఆయన స్వగృహం వద్ద కలిసి పూల మాలలు వేసి శాలువాలతో సన్మానించారు. ఈసందర్భంగా రాము మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి వారిలో చైతన్యం తీసుకుని రావాలన్నారు.ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలైనా ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయలేదన్నారు.వీటిపై విస్తృతంగా ప్రచారం చేయవలసిన అవసరం ఉందని రాము తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు నెల్లి దుర్గాప్రసాద్,పార్టీ నాయకులు గెడ్డం వెంకటేశ్వరరావు,చిక్కం బుజ్జిబాబు,బాలం రమేష్,బత్తుల జనార్ధనరావు,పోలమూరి విక్రమ్ తదితరులు ఉన్నారు.

# పట్నంలో పవిత్ర రంజాన్ దీక్షలు ప్రారంభం



**పెద్దాపురం, మార్చి ,02, ( ప్రభాతవార్త ) :** ముస్లిం సోదరుల పండగల్లో అత్యంత ప్రధాన పండుగ పవిత్ర రంజాన్ దీక్షలను ముస్లిం కుటుంబాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆదివారం ప్రారంభించారు. పెద్దాపురం నియోజకవర్గ పరిధిలోని పెద్దాపురం, సామర్లకోట పట్టణాల్లో ఉన్న అన్ని మసీదులు ముస్లిం భక్తులతో నిండి కిటకకిట లాడాయి. నెల రోజులపాటు జరిగే ఉపవాస దీక్షలో ముస్లిం ప్రజలు పాల్గొని కఠినమైన పద్ధతిలో ఈ ఉపవాస దీక్షలను అవలంబిస్తారు. రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా పట్నంలోని కబాడీ వీధి, పాత ఆసుపత్రి వీధి లో గల మసీదులతోపాటు పట్నంలో పలుచోట్ల మసీదుల్లో ఉపవాస ప్రార్థనలు ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో చేపట్టారు. అలాగే పెద్దాపురం అంజుమన్ మసీద్ జామియా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో మసీదులోనూ, ఇతర అన్ని మసీదుల్లోనూ రంజాన్ ప్రార్థనలు ప్రారంభమయ్యాయి ముస్లిం ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రంజాన్ విశిష్టతను ఇమామ్ లు ప్రజలకు వివరించారు.

# మహా కుంభమేళాలో పాల్గొనడం మా అదృష్టం



**అంబాజీపేట, మార్చి ,02, ( ప్రభాతవార్త ) :** ఉత్తర ప్రదేశ్ లో 45 రోజులు పాటు జరిగిన మహా కుంభమేళాలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామని అంబాజీపేట వాసులు తెలిపారు. గంగా,యమున, సరస్వతి నదులు సంగమించే త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించడం పూర్వజన్మ సుకృతమని సంతోషం వ్యక్తం చేశారు.త్రివేణి సంగమంతో స్నానమాచరించడంతో పాటు కాశి, అయోధ్య, ప్రయాగరాజ్ వంటి పుణ్యక్షేత్రాలను దర్శించుకున్నామని అంబాజీపేటకు చెందిన అత్తిలి వెంకటేశ్వరరావు,మంచాల శ్రీను (కువైట్ శ్రీను), పితాని రామకృష్ణ, వంకా శ్రీనులు తెలిపారు. త్రివేణి సంగమం లో పుణ్యస్నానమాచరించి సొంత గ్రామానికి తిరిగి వచ్చిన కుంభమేళా యాత్రికులకు కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానికులు స్వాగతం పలికి, అభినందించారు.

# జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేద్దాం : తమ్మిరెడ్డి శివశంకర్



**అమలాపురం, మార్చి ,02, ( ప్రభాతవార్త ) :** జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభను పిఠాపురం నియోజకవర్గం చిత్రాడలో నిర్వహించేందుకు అధ్యక్షులు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్ణయించారు. ఇందుకు సన్నాహక కార్యక్రమాల్లో భాగంగా అమలాపురం నియోజకవర్గానికి కో-ఆర్డినేటర్ గా నియమితులైన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యం.యస్.యం.ఈ కార్పొరేషన్ చైర్మన్ తమ్మిరెడ్డి శివ శంకర్ ఆదివారం అమలాపురం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు.అమలాపురం పట్టణంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమిష్టి కృషితో పనిచేసి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. "హలో అమలాపురం ఛలో పిఠాపురం" అనే నినాదంతో కార్యకర్తలు నాయకులు గ్రామస్థాయి వరకూ వెళ్లి జనసమీకరణ చేసి సభకు అమలాపురం నియోజకవర్గం నుండి భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం

# పెండ్లి కుమార్తెను దీవిస్తున్న టిడిపి జనసేన, బిజెపి నాయకులు



**అమలాపురం , మార్చి ,02, ( ప్రభాతవార్త ) :** అమలాపురం యువ పారిశ్రామికవేత్త మండేలా బాబి దంపతుల పెండ్లి కుమార్తె లలితను ఆదివారం తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు పాల్గొని దీవించారు. అమలాపురంలో వారి స్వగ్రాంలో వివిధ పార్టీల నాయకులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని పెండ్లి కుమార్తెను దీవించారు. పప్పుల శ్రీనివాసరావు, యాళ్ల దొరబాబు, మోకా సుబ్బారావు, గొల్లకోటి జగత్ ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో కార్మికుల వ్యతిరేక ప్రభుత్వం
## రాజమహేంద్రవరంలో రాష్ట్ర ఇఫ్టు రెండు పార్టీల విలీన సభ




**రాజమహేంద్రవరం, మార్చి ,02, ( ప్రభాతవార్త ) :** కార్మిక ఐక్యతకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న విధానాలను తిప్పికొట్టాలని ఇఫ్టు జాతీయ ప్రధాన కార్యదర్శి టి. శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఇఫ్టు రాష్ట్ర స్థాయి రెండు పార్టీల విలీన సభ రాజమహేంద్రవరంలో ఆదివారం జరిగింది. ముందుగా సుబ్రహ్మణ్య స్వామి మైదానం నుండి దేవీ చౌక్, జెండా పంజా రోడ్, మెయిన్ రోడ్, పుష్కరాల ఘాట్ మీదుగా చందా సత్రం కార్మికులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సత్రం ఆవరణలో ఇఫ్టు జెండాను రాష్ట్ర అధ్యక్షుడు పి.ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మరుకుత్తి యేసు అధ్యక్షతన నిర్వహించిన సభలో అరుణోదయ కళాకారులు విప్లవ గీతాలు పాడారు. దీనిలో జాతీయ కార్యదర్శి శ్రీన

# మరిడమ్మ వారి ఆలయంలో అన్నదానం

**పెద్దాపురం, మార్చి ,02, ( ప్రభాతవార్త ) :** పెద్దాపురం పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ మరిడమ్మ అమ్మవారి ఆలయంలో ఆదివారం భక్తులకు అన్నదానం నిర్వహించారు. దూర ప్రాంతాల నుండి అమ్మవారి దర్శనానికి విచ్చేసే భక్తులకు ప్రతి ఆదివారం అన్నదానం నిర్వహిస్తున్నట్టు ఆలయ పరిపాలన అధికారిణి, దేవదాయ శాఖ సహాయ కమిషనర్ కె విజయలక్ష్మి తెలిపారు. భక్తులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఆలమూరు మండల బిజెపి నూతన మండల అధ్యక్షులు గా సుంకర శ్రీరాములు



**కోనసీమ బ్యూరో , మార్చి ,02, ( ప్రభాతవార్త ) :** ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామం లో మండల అధ్యక్షులు నాగిరెడ్డి స్వామి అధ్యక్షతన సమావేశం జరిగినది దీనికి పరిశీలకులుగా తమలంపూడి రామక్రిష్ణ రెడ్డి, కొత్తపేట నియోజకవర్గం కన్వీనర్ అయనవిల్లి సత్తిబాబు గౌడ్ వచ్చి మండలనాయకుల ఏకాభిప్రకారం నుటన అధ్యక్షులుగా సుంకర శ్రీరాములు ను మండల అధ్యక్షులు గా ఎన్నుకోవడం జరిగినది. నుతన అధ్యక్షులు కార్యకర్తలకు నాయకులకు ధన్యవాదలు తెలిపి అందరి సహకారంతో పార్టీని బలోపేత చేస్తానని చెప్పినారు. అనంతరం నాగిరెడ్డి స్వామి కార్యకర్తలకు నాయకులకు ఇప్పటివరకు సహయ సకారములు ఇచ్చి పార్టీ బలోపెతం చేయుటకు సకా అందించిన అందరికి పేరు పేరున దన్యవాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లకార్యవర్గ సభ్యులు వడ్డి దొరయ్యనాయుడు, జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు ఎం.వి.క్రిష్ణరెడ్డి, బలుసు శ్రీను, తోరాటి ఆజనేయులు, కె.రాగవేంద్ర, కర్రి గంగిరెడ్డి, పి.నాగరాజు, కట్ట సత్య ప్రసాద్, కొత్తపల్లి శ్రీను, వెంకశ్రీనువాస్, గుప్త, ఏడిద సూర్య గోపాలాచార్యులు, నందూరి మోహన్న్, నాగిరెడ్డి వరప్రసాద్ తదితరులు పాల్గోన్నరు.

# విలసవిల్లి లో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు సౌర యాగ పూజలు



**అమలాపురం , మార్చి ,02, ( ప్రభాతవార్త ) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలంలోని వీలసవిల్లి గ్రామంలో ఉన్న రామ మందిరంలో గత నెల రోజులుగా నవగ్రహ నక్షత్ర పూర్వక మహాసౌర యాగం పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా అష్టమ వార్షికోత్సవం సందర్భంగా నెలరోజులు పాటు ఆలయ ప్రధాన అర్చకులు మున్నంగి రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో విశేష పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మహా సౌర యాగ కార్యక్రమంలో మండపేట నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఆయన కుటుంబీకులతో కలిసి పాల్గొన్నారు. విశేష పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. చండీయాగం నక్షత్ర జపాలు నక్షత్ర హోమాలు మొదటి తొమ్మిది రోజులు రాజశ్యామల యాగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి యువ నాయకులు తోట పృథ్వీరాజ్, తోట రాము సర్పంచ్ సలాది ఊర్మిళాదేవి, వైఎస్ఆర్సిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్, సలాది స్వామి నాయుడు కోలా యేసు తదితరులు పాల్గొన్నారు.

# సత్తెమ్మ తల్లి ఆలయాన్ని సుందరవనంగా తీర్చిదిద్దండి

**లక్ష రూపాయలు విరాళాన్ని అందించిన ఎమ్మెల్యే గోరంట్ల**



**రాజమహేంద్రవరం, మార్చి ,02, ( ప్రభాతవార్త ) :** సత్తెమ్మ తల్లి ఆలయాన్ని సుందరవనంగా తీర్చిదిద్దాలని, వేగంగా పూర్తి చేయాలని, ఆలయ కమిటీ సభ్యులకు రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. హుకుంపేట పంచాయితీ, డి.బ్లాక్ లో ఎన్నికల్లో ఇచ్చిన హామిలో భాగంగా ఆదివారం గోరంట్ల వారి కార్యాలయం , డి.బ్లాక్ మర్రిచెట్టు వద్ద గల శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణానికి లక్ష రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో భాగంగా డీ.బ్లాక్ లో రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేసి డ్రైనేజీలు నిర్మించడం జరుగుతుందని, అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, రాబోయే రోజుల్లో అనేక రోడ్లు డ్రైన్లు నిర్మించేందుకు అంచనాలు సిద్ధం చేశామని డి.బ్లాక్ ను ఒక రోల్ మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, కురుకూరి కిషోర్, గారపాటి నాగేశ్వరరావు, కొల్లి దుర్గాప్రసాద్, టి.రాము, చామండ్రి నాని, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోనేడు పీజీఆర్ఎస్ రద్దు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి ,02, ( ప్రభాతవార్త ) :** ఎన్నికల ప్రవర్తనా నియమావళి మధ్య పి. జి. ఆర్. ఎస్ సెషన్‌లకు సంబంధించిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరగదని, ప్రస్తుతం ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న జిల్లాల్లో ఎన్నికల కమిషన్ సూచనలు చెయ్యడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదివారం ప్రకటనలో తెలిపారు. కావున మార్చి 3 వ తేదీ సోమవారం పిజిఆర్ఎస్ నిర్వహించడం లేదన్నారు. ప్రజలు తమ సమస్యలను మీకోసం పోర్టల్ నందు మీ సమీపంలో ఉన్న గ్రామ వార్డు సచివాలయాల్లో ఆన్లైన్ ద్వారా అర్జీలను నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక రద్దు అమలులో ఉంటుందన్నారు.

# ఆదిత్య అసిస్టెంట్. ప్రొఫెసర్ దూలం శ్రీనివాసరావు కి డాక్టరేట్



**గండేపల్లి , మార్చి ,02, ( ప్రభాతవార్త ) :** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యా సంస్థలకు చెందిన ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ కళాశాల నందు హ్యూమానిటీస్ అండ్ బేసిక్ సైన్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న దూలం శ్రీనివాసరావు ఆంధ్ర యూనివర్సిటీ, విశాఖపట్నం నుంచి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (డాక్టరేట్) పొందినట్లు ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు.ప్రొఫెసర్ రాజేంద్ర కర్మర్కార్ నేతృత్వంలో సమర్పించిన "రిఫ్లెక్షన్స్ ఆన్ హెడ్డింగ్ వెస్ట్" : "ఏ క్రిటికల్ స్టడీ ఆన్ మైగ్రేషన్ అండ్ పోస్ట్ కాలోనియాల్ పర్స్పెక్టివ్స్ ఇన్ ది హౌసెలెక్టెడ్ నొవెల్స్ అఫ్ సంజీవ్ సహోట అండ్ మోనికా అలీ" హౌసిద్ధాంతానికి గాను ఆయన ఇంగ్లీష్ సబ్జెక్ట్ లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొంద

# సైన్స్ ఫెయిర్‌తో విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందుతుంది



మాజీ శాస్త్రవేత్త రావు

**అమలాపురంరూరల్, మార్చి ,02, ( ప్రభాతవార్త ) :** సైన్స్ ఫెయిర్‌తో విద్యా ర్థుల్లో సృజనాత్మకత పెంపొందుతుందని బిట్స్ పిలాని మాజీ శాస్త్రవేత్త కె.ఎస్.ఎన్ రావు అన్నారు. అమలాపురం వడ్డిగూడెం శ్రీవాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో క్రియేటివ్ కార్నివాల్-సైన్స్ ఎగ్జిబిషన్ను అయన ప్రారంభించారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిధిగా వచ్చిన అమలాపురం మున్సిపల్ కమీషనర్ కె.బి.ఆర్.ఆర్. రాజుతో కలిసి విద్యార్థులు తయారుచేసిన ప్రయోగాలను వీక్షించి, అభినందించారు.స్కూల్ నందు 7వ తరగతి విద్యార్థి తయారు చేసిన జెసిబి పనితీరును కె ఎస్ ఎన్ రావు అభినందించారు. అనంతరం రావు మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి ప్రయోగాలు తీసుకొని విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. ఉన్నత విద్యను అభ్యసిం

# బి.దొడ్డవరంలో వీరభద్రస్వామి సంబరం



**మామిడికుదురు, మార్చి ,02, ( ప్రభాతవార్త ) :** మామిడికుదురు మండలం లోని బి.దొడ్డవరం గ్రామంలో ఆదివారం పినిశెట్టి వారి బాల వీరబ్రహ్మేంద్రస్వామి సంబరం ఘనంగా జరిగింది. సన్నాయి వాయిద్యాలు, మేళతాళాలు, భక్తుల కోలాహలం,బాణాసంచా కాల్పులు, ప్రభ ఊరేగింపు,నృత్యాల నడుమ స్వామి వారిని వైనతేయ గోదావరి నది వరకు ఊరేగింపుగా తీసుకుని వెళ్లారు.నదిలో స్నానాలు ఆచరించిన అనంతరం పినిశెట్టి వెంకటస్వామి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు.బాల వీరభద్రస్వామి ఆలయం వద్ద సంబరాన్ని వైభవంగా నిర్వహించారు. విఘ్నేశ్వర పూజ, శమీవృక్షం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. పలువురు భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

# కత్తిపూడి లో రక్తదాన శిబిరం



**శంకవరం, మార్చి ,02, ( ప్రభాతవార్త ) :** మండలం కత్తిపూడి లో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. పాత కొత్తూరులో శ్రీనిధి కళాశాలలో శ్రీకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శిబిరాన్ని రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు వెన్న శివ ప్రారంభించారు. కాకినాడ యువసేన బ్లడ్ బ్యాంకు సిబ్బంది 32 మంది నుండి రక్తదానాన్ని సేకరించారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని, శ్రీకృష్ణ ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో గాబు కృష్ణ, కొయ్య రమణ, కంచిభోయిన శ్రీను, సాధనలలక్ష్మీ బాబు, పీర్ల అప్పారావు, ఉగ్గిరాల నాగేశ్వరరావు జనసేన నాయకులు కరణం సుబ్రహ్మణ్యం, గాబు శభాష్, పోసిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సత్యదేవుని రధ సేవ



**అన్నవరం /శంకవరం, మార్చి ,02, ( ప్రభాతవార్త ) :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం లో స్వామివారి రథ సేవ ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున శ్రీ స్వామి అమ్మవార్లను మేల్కొల్పి పంచామృతాలతో అభిషేకించి ప్రత్యేక పూజలు నిర్వహించి. అనంతరం 10 గంటలకు శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను మేళ తాళాల మధ్య తూర్పు రాజగోపురం వద్దకు పల్లకిలో తీసుకొచ్చి రథంపై ఆసీనులు గావించి, వివిధ రకముల సుగంధ భరితమైన పుష్పలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ కార్య నిర్వహణ అధికారి వీర్ల సుబ్బారావు కొబ్బరికాయ కొట్టి భక్తుల నామస్మరణ మధ్య, వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య , మంగళ వాయిద్యాలు నడుమ, ఆలయ ప్రాంగణం చుట్టూ ముమ్మారు ప్రదక్షణ గావించారు. 2500 రూపాయల టికెట్ తో రథ సేవలో పాల్గొన్న భక్తులు కుటుంబం రథాన్ని స్వయంగా లాగవచ్చని

# కొత్త అల్లుడికి'కోనసీమ' మర్యాద ,29 వంటకాలతో విందు

**అమలాపురంరూరల్, మార్చి ,02, ( ప్రభాతవార్త ) :** కోనసీమ మర్యాదలు ఎలా ఉంటాయో అమలాపురం మరోసారి రుచి చూపించింది. కొత్త అల్లుడికి 29 రకాల వంటకాలతో అపురూప విందు ఏర్పాటుచేసిన బావమరుదుల ప్రేమకు బావ ఫిదా అయ్యాడు. వివిధ విందులతో కూడిన రక రకాల రుచులు చూసి... ఎలా ఉందో చెప్పమంటూ ఆ బావ ను బావ మరుదులు గారం చేయడంతో బావ కాదన లేక అన్నీ రుచి చూసి కోనసీమ మర్యాదను నిలబెట్టాడు. కడుపునిండా భోజనం పెట్టడం ఒక ఎత్తైతే విపరీతమైన ప్రేమతో కడుపు పగిలేలా మర్యాద ఇవ్వడం కోనసీమ రివాజు. హైదరాబాద్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ యర్రమల్లు వంశీ తన అత్తారింటికి అమలాపురం పట్టణం శ్రీరామపురం వచ్చిన సందర్భంగా 29 రకాల విందులతో ఆహ్వానం పలికారు. వంశీ, ప్రత్యూషలు సాదానీదాగా అమలాపురం అత్తారింటికి చేరుకున్నప్పటికీ వారిని సంభ్రమాశ్చార్యాలకు గురి చేసే విధంగా విందు ఏర్పాటు చేయడంపై పలువురు అభినందనలతో ముంచెత్తారు.

# ఈనెల 8 వరకు పిజిఆర్ఎస్ రద్దు

**కోనసీమ బ్యూరో, మార్చి ,02, ( ప్రభాతవార్త ) :** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల శాసన మండలి పట్టభద్రుల నియోజక వర్గ ఎన్నికలకు సంబంధించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కోడ్ ఎన్నికల ప్రవర్తన నియ మావళి అమల్లో ఉన్న కారణంగా ప్రతి సోమవా రం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి తాత్కాలిక విరామం ప్రక టించామని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 3 తేదీ నుంచి ఈనెల 8 వ తేదీ వరకు ప్రతి సోమవారం స్థానిక కలెక్ట రేట్,మూడు రెవెన్యూ డివిజన్లు, మండల కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరి ష్కార వేదిక మీకోసం కార్యక్రమానికి తాత్కాలిక విరామం ప్రకటించామని పేర్కొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps



# మోర్బి బ్రిడ్జి కూలిపోతే 134 మంది చనిపోయారు..
# పిఎం మోడీ ఎందుకు పోలేదు?

## కొండగట్టు ప్రమాదస్థలానికి కెసిఆర్ ఎందుకు పోలేదు?

### పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** మోర్బి బ్రిడ్జి కూలిపోతే 134 మంది చనిపోయారు..మోడీ ఎందుకు పోలేదు అని రఘునందన్‌రావు అడిగావా? కొండగట్టులో 65 మంది చనిపోతే కెసిఆర్ వెళ్లలేకపోయినప్పుడు హరీశ్‌రావు గొంతు ఎందుకు మూగపోయిందని అని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు.
గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మాట్లాడుతూ గుజరాత్‌లో బ్రిడ్జి కూలిపోతే మోడీ పోయి ఉంటే రఘునందన్‌రావు మమల్ని అడిగినా అర్థం ఉండేదని, మమ్మల్ని అడిగే ముందు నీ ప్రభుత్వం గురించి కూడా ప్రశ్నించుకో అని హితవు చెప్పారు. మీ పార్టీలో ఏం క్రమశిక్షణ ఉంది? అని ఆయన నిలదీశారు. 'బిజెపిలో శిక్షణ లేదు క్రమశిక్షణ లేదు ప్రెసిడెంట్ ఉండగానే, ఇంకా కొత్త వ్యక్తి వస్తున్నాడు అని మీ పార్టీ వాళ్లే చెప్తున్నారు. క్రమశిక్షణ పార్టీ మాది అని గొప్పలు నరుకు తారు కదా, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి గురించే మీ పార్టీలో మీరే మాట్లాడు కుంటున్నారు మీరే క్రమశిక్షణలో లేరు. మాకేం చెప్తారు' అని జగ్గారెడ్డి అన్నారు. సొరం గంలో చిక్కుకున్న 8 మంది నీ కాపాడేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, నల్గొండ జిల్లా ఎంఎల్‌ఏ లు,మంత్రులు ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు. గల్లంతైన ఎనిమిది మంప్రాణాలతో ఉన్నారా? లేరా? ముఖ్యమంత్రితోపాటు ప్రజలు కూడా చింతిస్తున్నారని ఇదీ అందరం బాధ పడే సంఘటన అని ఆయన అన్నారు.
సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎనిమిది రోజులుగా ఎస్ఎల్‌బిసి కి వెళ్తున్నారని గుర్తుచేశారు. మోడీ కూడా సిఎం కాల్ చేయడం జరిగిందని కేంద్రం కూడా సహకారం అందిస్తున్నదని ఆయన తెలిపారు. ప్రాణాలతో ఎనిమిది మంది బయటకు వస్తే బాగుండు అనే కోరుకుంటున్నాం అని ఆయనఅన్నారు.
అధికారులు కూడా జాగ్రత్తగా సొరంగంలోకి వెళ్లి రిస్క్ ఆపరేషన్ చేస్తున్నారు. ఫ్లోరోసిస్ బారిన పడకుండా ఉండాలని కాంగ్రెస్ ఎస్ ఎల్ బి సి పనులు మొదలుపెట్టింది అని గుర్తుచేశారు. పదేళ్లలో కేసీఆర్ కొంత పని చేశారు కానీ ఎస్ ఎల్ బి సి పూర్తి చేయలేక పోయారు అని ఆవేదన చెందారు. రాహుల్‌గాంధీ నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ కి అధికారం లోకి వచ్చింది అని ఆయన అన్నారు. సీఎం రేవంత్ అయ్యాక ఎస్‌బిఎల్‌సి నీ పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకొన్నారు.ఉత్తమ్, జానారెడ్డి, కోమటిరెడ్డి సహకారంతో సొరంగం పనులు పూర్తిచేసి 3 నుండి 4 లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తాపత్రయ పడుతున్నారని అన్నారు.



శ్రీభక్త రామదాసు జయంతి ఉత్సవాలను ప్రారంభిస్తున్న డిప్యూటీసిఎం భట్టి విక్రమార్క. చిత్రంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క

## కళలు, కళాకారులను చిత్తశుద్ధితో ప్రోత్సాహిస్తోన్న సర్కారు

### ఉగాదికి గద్దర్ తెలంగాణ సినిమా పురస్కారాలు

**హైదరాబాద్ (సైఫాబాద్), మార్చి 2, ప్రభాతవార్త:** కళలను, కళాకారులను చిత్త శుద్ధితో ప్రోత్సహిస్తున్న ప్రజా ప్రభుత్వం మనదని, ఇకపై ప్రతి యేడాది ప్రభుత్వం భక్త రామదాసుగా పిలువబడే కంచర్ల గోపన్న జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తుందని ఉపముఖ్యమ ంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. వచ్చే ఉగాది పండుగరోజున గద్దర్ తెలంగాణ సినిమా అవార్డుల ప్రదానోత్సవం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం ఎల్‌బి ఇండోర్ స్టేడియంలో శ్రీభక్త రామదాసు 392వ జయంతిలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కళాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని, కళారంగ అభివృద్ధికి సిఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని, సినిమా కళాకారులను ప్రోత్సహించిన మాదిరిగానే సంగీత నాటక కళాకారులకు అవార్డులు ఇవ్వనున్నామని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ భగవంతుడు అందరికి కళాప్రతిభ ఇవ్వలేదని, కొంతమంది అదృష్టవంతులకే ఆ అవకాశం కల్పించారని, భగవంతుడు ఇచ్చిన కళలను ప్రజలకు పంచి సమాజ వికాసానికి దోహదపడాలని పిలుపునిచ్చారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ కళాకారులు ఆనందంగా ఉంటే రాష్ట్రం సుభిక్షంగా, సస్యశ్యామలంగా ఉంటుందన్నారు. రాష్ట్ర సంగీత, నాటక అకాడమీ ఛైర్‌పర్సన్ ఆచార్య డా. అలేఖ్య పుంజాల మాట్లాడుతూ మే 4న త్యాగరాజస్వామి జయంతిని కూడా ప్రభుత్వం పెద్దఎత్తున నిర్వహిస్తున్నదని చెప్పారు. కార్యక్రమంలో పద్మశ్రీ డా.యెల్లా వెంకటేశ్వరరావు, పద్మశ్రీ డా.శోభారాజ్, పద్మశ్రీ ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## మెట్రోకు నిధులు తెప్పించలేని అశక్తుడు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

### ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** హైదరాబాద్ నుంచి కేంద్రమంత్రిగా ప్రాతినిధ్యంవహిస్తూ కనీసం మెట్రోరైలుకు నిధులు కూడా తెప్పించలేని అశక్తుడు కిషన్‌రెడ్డి అంటూ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఒక పత్రికా ప్రకటనలో విమర్శించారు.హైదరాబాద్ నుంచి కేంద్రమంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న హైదరాబాద్ అభివృద్ధికి ఏమి చేయని కిషన్‌రెడ్డికి మద్దతుగా మరో కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడు మద్దతుగా మాట్లాడటం సరికాదని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి ఎవరో ఇచ్చిన స్క్రిప్ట్ అదీ బిజెపి ఆఫీసులో తయారు చేసింది దానిని చదివే ముందు మీరైనా స్పష్టత తీసుకొని మాట్లాడితే బాగుండని రామ్మోహన్ నాయుడుకు సూచించారు. కేంద్రమంత్రిగా అవగాహనలేకుండా చేసిన వ్యాఖ్యలను రామ్మోహన్ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్రం నుంచి రెండు సార్లు ఎంపికై కిషన్‌రెడ్డి కేంద్రప్రభుత్వంకు ఇటు రాష్ట్ర ప్రభుత్వంకు వారధిగా ఉంటు తెలంగాణకు ఆయన ఏం చేశారని ప్రశ్నించారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి హయాంలోనే హైదరాబాద్‌లో ఐటి అభివృద్ధి చెందినది. రాజీవ్‌గాంధీ ఐటిని హైదరాబాద్‌కు తెచ్చారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఏం మాట్లాడుతున్నారో ఆయనకే అర్థం కాలేదని దేశంలో ఐటి రంగం పరిశ్రమ రంగంగా అభివృద్ధి పరిచేలా రాజీవ్‌గాంధీ ప్రధానిగా అభివృద్ధిచేశారని తెలిపారు.

## మీనాక్షి నటరాజన్ రాకతో బిఆర్ఎస్ నేతల్లో ఆవరించిన భయం

### రాజీవ్ పంచాయతీ సంఘటన్ ఛైర్మన్ రాచమల్ల సిద్దీశ్వర్

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** మీనాక్షి నటరాజన్ రాష్ట్రానికి ఇంచార్జ్ కాగానే బిఆర్ఎస్ నేతలలో భయం ఆవరించిందని రాజీవ్ పంచాయతీ సంఘటన్ ఛైర్మన్ రాచమల్ల సిద్దీశ్వర్ అన్నారు. ఆదివారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ ఉన్నతభావాలు కలిగిన మీనాక్షి నటరాజన్‌ను కెటిఆర్ కించపరుస్తూ మాట్లాడటం తగదని అన్నారు.
కెటిఆర్ వెంటనే మీనాక్షి నటరాజన్‌కు క్షమాపణ చెప్పాలని కోరారు. తెలంగాణ చరిత్ర కెటిఆర్‌కు తెలియదు సోనియా గాంధీ తెలంగాణ ఇస్తేనే మంత్రి అయిన చరిత్ర కెటిఆర్‌ది అని ఆయన ఎద్దేవా చేశారు.
కాంగ్రెస్ పార్టీలో నెహ్రూ నుంచి సోనియాగాంధీ వరకు ఆస్తులను పదవులను ప్రాణాలను త్యాగం చేసి పనిచేస్తున్నారని చరిత్రను నెమరేసుకొన్నారు. గత పార్లమెంట్ ఎన్నికలలో ఎఐసిసి అడిగినా కూడా ఆమె పోటీ చేయకుండా పార్టీ కోసం పనిచేసిన ఘనత మీనాక్షిదని ఆయన కొనియాడు. ఎన్ఎస్‌యుఐ నుంచి ఆమె గాంధీ భావాజాలంతో నిబద్ధతగా ఆచరిస్తూ జీవితాన్ని మీనాక్షి నటరాజన్ కొనసాగిస్తున్నారని అన్నారు. మీనాక్షి నటరాజన్ వ్యాఖ్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆపాదించి కెటిఆర్ వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని అన్నారు.
కాంగ్రెస్‌ను, ఇంకా ఎవరినైనా తెలంగాణ ప్రజలు గెలిపిస్తారని రాష్ట్రాన్ని దోచుకున్న మిమ్మల్ని వచ్చేఐదేళ్ళు కూడా ఫామ్‌హౌజ్‌కే పరిమితం చేస్తారని ఆయన జోస్యం చెప్పారు. ఇప్పటికైనా సోయి తెచ్చుకొని మాట్లాడాలని హితవు చెప్పారు.

## అంగన్‌వాడీల్లో మెనూ మార్పు.. అదనంగా పాలు, మిల్లెట్స్

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** తెలంగాణలోని అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలకు మెనూ మారనుంది. ప్రస్తుతం ఇస్తున్న వాటితో పాటు, అదనంగా మరింత బలవర్ధకమైన ఆహారాన్ని అందించాలని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ భావిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కలిపి మొత్తం 35,700 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా, వీటిల్లోని పిల్లలకు ప్రస్తుతం బాలామృతం ఇస్తున్నారు. అయితే దీనికి అదనంగా పాలు, మిల్లెట్స్ అల్పాహారం (స్నాక్స్)ను కూడా ఇవ్వాలని నిర్ణయించింది. ఇందుకు గాను ఈ బలవర్ధమైన మిల్లెట్ స్నాక్స్ తయారీ బాధ్యతను మహిళా సంఘాలకు కేటాయించాలని భావిస్తోంది. వీటి నిమిత్తం వచ్చే 2025-26 వార్షిక బడ్జెట్‌లో కేటాయింపులు జరపనున్నారు. వీటి ద్వారా గర్భిణులు, బాలింతలకు ఒక పూట భోజనం, రోజుకొక కోడిగుడ్డు, 200 మిల్లీలీటర్ల పాలను అందిస్తు న్నారు. 6 నెలల నుంచి 3 ఏళ్లలోపు చిన్నారు లకు (టేక్ హోం రేషన్ కింద) వారానికి 4 గుడ్ల చొప్పున నెలకు 16 గుడ్లను, నెలకు రెండున్నర కిలోల బాలామృతాన్ని అందిస్తున్నారు. బరువు తక్కువున్న పిల్లలకు బాలామృతం ప్లస్ పేరుతో రోజుకొకటి చొప్పున నెలకు 30 గుడ్లు ఇస్తున్నా రు. 3 నుంచి 5 ఏళ్లలోపు పిల్లలకు ఒక పూట భోజనం, ఉదయం ఒక గుడ్డు, సాయంత్రం స్నాక్స్ (కుర్‌కురే వంటి వాటిని) ఇస్తున్నారు. సాయంత్రం పూట అందించే కుర్‌కురే వంటి వాటి బదులుగా మిల్లెట్స్‌తో చేసిన స్నాక్స్, పాలు పిల్లలకు ఇవ్వాలని అధికారులు ప్రస్తుతం నిర్ణయించారు.

## డ్రైవర్ నిర్లక్ష్యంతో ఇద్దరి దుర్మరణం

### మరో ఇద్దరికి తీవ్రగాయాలు

**చిట్యాల రూరల్, మార్చి 2, ప్రభాతవార్త:** కంటైనర్ లారీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఇద్దరు మృతి చెందారు. నల్గొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ స్టేజీ వద్ద జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా.. మరో ఇద్దరు వ్యక్తులకు తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దకాపర్తి వద్ద జాతీయ రహదారి విస్తరణ నిర్మాణం పనులు జరుగుతుండగా ఆదివారం తెల్లవారుజామున హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వాహనాలు నెమ్మదిగా వెళ్తున్నాయి. దీన్ని గమనించని కంటైనర్ లారీ వేగంగా దూసుకు రావడంతో ముందుగా వెళ్తున్న బెలేనో కారును వేగంగా వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో కారు ముందున్న ట్రావెల్స్ బస్సు కిందకు దూసుకుపోయి నుజునుజ్జయింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న సయ్యద్ నవాజ్ (28) మహ్మద్ జుబేర్(28)లకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. వీరితో పాటుగా కారులో వెనుక కూర్చున్న సయ్యద్ షోయబ్, సల్మాన్ అనే వ్యక్తులకు తీవ్రగాయాలయ్యాయి. మృతదేహాలతో పాటుగా ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిని చికిత్స నిమిత్తం నల్గొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నల్గొండకు చెందిన వీరంతా నల్గొండలోని బొట్టుగూడలో ఓ వెల్డింగ్‌షాప్ నడుపుతున్నారు. వీరంతా కలిసి శనివారం సాయంత్రం హైదరాబాద్‌లో వెల్డింగ్ పనుల నిమిత్తం కారులో వెళ్లి పనులు ముగించుకుని తిరిగి ఆదివారం తెల్లవారుజామున నల్గొండకు వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన ఘటనలో వాహనాలు ఒకదానికొకటి ఢీకొని కంటైనర్ లారీ, రెండు ట్రావెల్స్ బస్సులు, రెండు కార్లు ధ్వంసమయ్యాయి. తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకోవడంతో రెండు, మూడు గంటలమేర జాతీయ రహదారిపై ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు, ఎన్ హెచ్ఏఐ సిబ్బంది అక్కడికి చేరుకుని ట్రాఫిక్‌ను నియంత్రించారు. మృతుల బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల ఎస్ఐ నకిరేకంటి ధర్మ తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో మారనున్న రాజకీయ సమీకరణాలు : జాజుల

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో బీసీ అభ్యర్థులు కచ్చితంగా విజయం సాధిస్తారని, ఈ విజయంతోనే తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో రాజకీయ సమీకరణలు మారనున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఆదివారం బీసీ భవన్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ సరళి, సోమవారం వెలువడే ఫలితాలపై బీసీ సంఘాల నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలలో వివిధ రాజకీయ పార్టీలు, ఉపాధ్యాయ యూనియన్లు, ఓటర్లను మభ్య పెట్టడానికి విచ్చలవిడిగా కోట్ల రూపాలు ఖర్చు చేశాయని అయినప్పటికీ మెజార్టీ ఓటర్లు బిసి వాదం వైపు నిలిచారని పేర్కొన్నారు. ఈ మూడు నియోజక వర్గాల్లో నుండి పూల రవీందర్, ప్రసన్న హరికృష్ణ, మాల్క కొమురయ్యలు గెలిచి చరిత్ర సృష్టించబోతున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల అనంతరం గెలుపొందిన ముగ్గురు బీసీ అభ్యర్థులతో హైదరాబాద్‌లో లక్షల మందితో విజయోత్సవ సభ నిర్వహిస్తామని ఈ గెలుపు స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రాజ్యాధికారాన్ని సాధించి తీరుతామని శ్రీనివాస్ గౌడ్ దీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర్, బీసీ యువజన సంఘం అధ్యక్షులు కనకాల శ్యాంకుర్మ, బీసీ నేతలు జాజుల లింగం, భాస్కర్, లింగస్వామి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంట రుణాలకు రైతు భరోసా సొమ్ము

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త :** ప్రస్తుత యాసంగి సీజనుకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేస్తున్న రైతు భరోసా సొమ్మును కొన్ని బ్యాంకులు పంటల రుణాలకు జమ చేసుకుంటున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ సాయం రావడంతో యాసంగి పెట్టుబడులకు అవసరం అవుతాయని ఎంతో అశతో బ్యాంకులకు వెళ్లిన రైతులకు తీవ్ర నిరాశే మిగులుతోంది. యాసంగి సీజనుకు పెట్టుబడి సాయం కింద అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లో ఎకరానికి 6 వేల రూపాయల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం జమ చేసింది. అయితే వాటిని రైతుల చేతికి రాకుండా బ్యాంకులు అడ్డుకుంటున్నాయి. రైతులు తీసుకున్న రుణాలకు, వాటికయ్యే వడ్డీలకు గాను రైతు భరోసా సొమ్మును జమ చేసుకుంటున్నట్లు వివిధ జిల్లాల్లో ఫిర్యాదులు వస్తున్నాయి. కొన్ని బ్యాంకులు అయితే రైతు భరోసా నిధులను సంబంధిత రైతులు తీసుకోకుండా వారి ఖాతాలను ముందే హోల్డ్‌లో పెడుతున్నట్లు తెలుస్తోంది. దీంతో రైతులు వారి బ్యాంకు ఖాతాల లావాదేవీలను నిర్వహించే అవకాశాన్ని కోల్పోతున్నారు. రుణం లేదా, వడ్డీ చెల్లిస్తేనే కాని హోల్డ్‌లో పెరిగిన ఖాతాలను సాధారణ స్థితికి తీసుకాలేమని స్పష్టం చేస్తుండటంతో రైతుల పరిస్థితి దయనీయంగా తయారైంది. రైతులు బ్యాంకుల నుండి రుణాలకు సంబంధించిన ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే ప్రభుత్వం అందించే సొమ్మును తమకు అందకుండా చేస్తున్నాయని వాపోతున్నారు. ఈ విధంగానే ఒక్క వికారాబాద్ జిల్లాల్లో రైతు ఖాతాల్లో సుమారు 33 కోట్ల రూపాయలను వివిధ బ్యాంకులు రైతు భరోసా నిధులను జమ చేసుకున్నట్లు తెలుస్తోంది.

## నేటి నుంచి ఇ సెట్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

### మే 12న పరీక్ష నిర్వహణ

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో బీఈ, బీటెక్, బీ ఫార్మసీ కోర్సుల్లో ద్వితీయ సంవత్సరం(లేటరల్ ఎంట్రీ)లో ప్రవేశాల కోసం నిర్వహించే ఈసెట్-2025కి సంబంధించిన దరఖాస్తులను నేటి(సోమవారం మార్చి 3) నుంచి స్వీకరించనున్నారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 25న జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ సెట్-2025ను మే 12న నిర్వహించనున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఈ సెట్-2025ను నిర్వహించనుంది. నేటి నుంచి ఏప్రిల్ 19 వరకు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. మే 12న పరీక్షను నిర్వహించనున్నారు. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులకు పరీక్ష ఫీజు రూ. 500 కాగా.. ఇతర కేటగిరీల విద్యార్థులకి రూ. 900గా నిర్ణయించారు. పరీక్షను ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహిస్తారు. ఈసీఈ, ఈఐఈ, సీఎస్ఈ, ఈఈఈ, సివిల్, ఎంఈసీ, సీహెచ్ఈ, మైనింగ్, ఎంఈటీ, పీహెచ్ఎం, బీఎస్ఎం కోర్సుల్లో ప్రవేశాలను తీసుకోనున్నారు.

## జర్మన్ లాంగ్వేజ్‌పై టి-శాట్ ప్రత్యేక డిజిటల్ పాఠాలు

### కేంద్ర బడ్జెట్‌పై కూడా పాఠ్యాంశాలు: సిఇఒ వేణుగోపాల్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** టి-శాట్ అధ్వర్యంలో జర్మన్ లాంగ్వేజ్‌పై ప్రత్యేక డిజిటల్ పాఠ్యాంశాలను ప్రసారం చేయనున్నారు. ఇందుకు సంబం ధించిన పాఠాలను ఈ నెల 4 నుంచి ప్రసారం చేయనున్నట్టు టి-శాట్ సిఇఒ బోధనపల్లి వేణుగోపాల్‌రెడ్డి ఆదివారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే పలుభాషలపై ప్రత్యేక పాఠాలను ప్రసారంచేసిన టి-శాట్ .. నిరుద్యోగ యువత, విద్యార్థినీవిద్యార్థులు జర్మన్ లాంగ్వేజ్‌ను సులువుగా, ఉచితంగా నేర్చుకునేందుకు డిజిటల్ పాఠ్యాంశాలను ఈ నెల 4 నుంచి ప్రారంభిస్తు న్నట్టు తెలిపారు. మంగళవారం(మార్చి 4) మధ్యాహ్నం ఒంటిగంట నుండి ఒంటి గంటన్నర వరకు .. అరగంటపాటు ప్రత్యేకంగా ప్రసారం చేస్తామని తెలిపారు. అవే ప్రసారాలను విద్యఛానల్‌లో సాయంత్రం ఐదున్నర నుండి 6 గంటల వరకు ప్రసారమవుతాయని సిఇఒ స్పష్టం చేశారు. ప్రతిష్టాత్మక రామకృష్ణ మఠ్ బోధన సిబ్బంది బోధించిన పాఠ్యాంశాలను మొదటి విడతలో 20 ఎపిసోడ్స్ ప్రసారమతాయన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం యువత అమెరికా తరువాత జర్మనీ వెళ్లేందుకు నిర్ణయించుకుంటున్నారని, అక్కడికి వెళ్లేందుకు భాషా పరమైన ఇబ్బందులు తొలిగించాలనే లక్ష్యంతో జర్మన్ లాంగ్వేజ్‌పై డిజిటల్ పాఠ్యాంశాలు ప్రసారాలు చేయాలని నిర్ణయించినట్టు వేణు గోపాల్‌రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. జర్మనీలో పనిచేయాలనుకునే వారికోసం ఇటీవలి కాలంలో తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ పలువిడతలుగా జర్మన్ లాంగ్వేజ్‌పై ప్రత్యేకశిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసిందని.. అటువంటి శిక్షణ కార్యక్ర మాలు ఒక శాఖకే పరిమితం కాకుండా తెలంగాణ లోని అన్ని వర్గాలకు తోడ్పడేలా జర్మన్ లాంగ్వేజ్‌పై పాఠ్యాంశాలను ప్రసారం చేయాలని నిర్ణయించినట్లు సిఇఒ తెలిపారు. వాటితోపాటు 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర బడ్జెట్‌పై టి-శాట్ నెట్‌వర్క్ పోటీపరీక్షల కోణంలో ప్రత్యేక పాఠ్యాంశాలు రూపొందించి ప్రసారం చేస్తుందన్నారు. పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లోని అంశాలు, రెవెన్యూ రాబడి, వ్యయం, పన్నులు, ఆర్థికాభివృద్ధి వంటి అంశాలపై సమగ్రంగా ఈ పాఠ్యాంశాలుంటాయని, పోటీపరీక్షలు రాసే అభ్యర్థులకు కరెంట్ అఫైర్స్ రూపం లో అందించే పాఠాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. టి-శాట్ నిపుణ ఛానల్‌లో ప్రతీరోజు మధ్యాహ్నం ఒంటిగంటకు.. తిరిగి టి-శాట్ విద్యా ఛానల్‌లో అదేరోజు సాయంత్రం ఆరున్నర గంటలకు ప్రసారం అవుతాయని సీఈవో వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.



ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ

## యునిఫైడ్ పెన్షన్ స్కీంను ఉపసంహారించుకోవాలి

### రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ

**హైదరాబాద్ (ధర్నాచౌక్), మార్చి 2, ప్రభాతవార్త:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు నష్టం కలిగించే యూనిఫైడ్ పెన్షన్ స్కీం (యూపీఎస్)ను ఉపసంహరించుకోవాలని తెలంగాణ రాష్ట్ర కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ డిమాండ్ చేశారు. ఆదివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ రాష్ట్ర కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం ఎప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో యూపీఎస్ వద్దని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూఈఎస్ విధానం కార్పొరేట్లకు ధన ప్రవాహం కొనసాగించటానికే వచ్చిందని ఆరోపించారు. పది సంవత్సరాలుగా సీపీఎస్ వద్దని, ఓపీఎస్ మాత్రమే సామాజిక భద్రతను చేకూర్చుతుందని పోరాటం చేస్తూ ఉంటే ఇప్పుడు యూపీఎస్ విధానం తెచ్చి, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను గందరగోళానికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యూపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ ఏప్రిల్ 1న బ్లాక్‌డేగా పరిగణించి, దేశంలోని ప్రతి జిల్లాలో కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వటం జరుగుతుందని, అదే విధంగా మే 1న చలో ఢిల్లీ కార్యక్రమం, సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో ఉద్యోగ ఉపాధ్యాయులు సామూహిక సెలవు పెట్టి లక్ష కలాలతో కవాతు నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల శ్రీకాంత్, నాయకులు నరేష్‌గౌడ్, కూరాకుల శ్రీనివాస్, ఇన్నారెడ్డి, పోల శ్రీనివాస్, మ్యాన పవన్, నరేందర్‌రావు, శ్యాంసుందర్, శ్రవణ్, మల్లికార్జున్, దేవయ్య, గడ్డం వెంకటేష్, ఆవునూరి రవి, సోమనాథ్, శ్రీకాంత్ నాయక్, షఫీ, లచ్చిరాం, జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

## 48 గంటల్లో నీళ్లు విడుదల చేయకపోతే
# మంత్రి చాంబర్ ముందు ధర్నా చేస్తా

### మాజీమంత్రిబిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

### మేడిగడ్డ ప్రమాదం కుట్రపూరితం.. ఇది కాంగ్రెస్ తెచ్చిన కరవు



**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :** కెసిఆర్ అంటే కాళేశ్వరం, కాంగ్రెస్ అంటే శనీశ్వరం అని మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. మేడిగడ్డలో జరిగిన కుట్రపూరిత ప్రమాదాన్ని సాకుగా చూపించి కేసీఆర్‌పై ఉన్న కోపం, ద్వేషంతో రాష్ట్రవ్యాప్తంగా పంటలు ఎండిపోయేలా రేవంత్ సర్కార్ చేస్తోందని ఆయన ఆరోపించారు. సిరిసిల్ల, తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ ప్రాంతాల్లో సాగునీరు లేక వ్యవసాయం సంక్షోభంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కాలం తెచ్చిన కరవు కాదు, కాంగ్రెస్ తెచ్చిన కరవు అని విమర్శించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం దేవునిగుట్ట తండాలో రైతులను కలిసి వారి సమస్యలను విన్నారు. తాము పడుతున్న ఇబ్బందులను కేటీఆర్‌కు రైతు లు వివరించారు. ఎండిన పంట పొలాలను కేటీఆర్‌కు చూపించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కేటీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. 'కేసీఆర్ కాళేశ్వరం నుంచి నీళ్లు తీసుకొచ్చి మల్కపేట రిజర్వాయర్‌లో పోస్తే, దేవునిగుట్ట తండాలో రైతులు సాగు చేసేవారు. మేడిగడ్డ పర్రెను రిపేర్ చేసి నీళ్లు ఇవ్వొచ్చు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఎర్రటి ఎండల్లో కూడా అప్పర్ మానేరు, మిడ్‌మానేరు ద్వారా వాగులు, చెరువులు నింపి రైతులను కాపాడాం. ఇప్పుడు జిల్లాలో వందల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయి. చూస్తూ ఊరుకోం. 48 గంటల్లో నీళ్లు విడుదల చేయక పోతే, మంత్రి ఛాంబర్ ముందు ధర్నా చేస్తా' అని కేటీఆర్ హెచ్చరించారు. 'కేసీఆర్‌పై కోపముంటే రాజకీ యంగా తలపడాలి, రైతులను గోస పెట్టొద్దు. రేవంత్ రెడ్డి ఇప్పటికే 450 మంది రైతులను పొట్టన పెట్టుకున్నాడు. కాంగ్రెస్ రైతు డిక్లరేషన్‌లో ఒక్క మాటను కూడా నిలబెట్టు కోలేదు. రైతు బంధును కూడా ఇవ్వడం లేదు' అని కేటీఆర్ ఆగ్ర హం వ్యక్తం చేశారు. రైతులు గుండెధైర్యంతో వ్యవ సాయాన్ని కొనసాగించాలన్న కేటీఆర్, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని రైతులను కాపాడాలన్నారు.

## ప్రభుత్వ సహకారం కోసం గిరిజన సహకార సంస్థ ఎదురుచూపులు

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** అటవీ ఉత్పత్తులను సేకరించి, ప్రాసెస్ చేసి, మార్కెట్‌లో విక్రయించడం ఆదాయం సమకూర్చుడం కోసం గిరిజనలకు అండగా నిలిచేందుకు గిరిజన సహాకరా సంస్థ (జిసిసి) తోడ్పడుతుంది. గిరిజన కార్పోరేషన్‌లో సుమారు 300 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. వీరందరి భాగస్వామ్యులను చేస్తూ అనేక విధాగాలు వారికి ఉపాధి కల్పించే అవకాశం ఉంటుంది. కాని గత కొద్దికాలంగా ప్రభుత్వం గిరిజన సహకార సంస్థకు నిధులు సమకూర్చక పోవడంతో సంస్థకు సంబంధించిన కార్యలకలాపాలు నిలిచిపోయానే గిరిజన సంఘాల నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిధులు కేటాయించాలని పలు మార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన ఎటువంటి ప్రయోజనం ఉండటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరైన సమయంలో ప్రభుత్వం నిధులు విడుదల చేయక పోతే తాము ఏమీ చేయలేదని అధికారులు అంటున్నారని వారు చెబుతున్నారు. నిధుల కొరత కార్పోరేషన్ మనగడం ఆగమ్యగోచరంగా మారుతోందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిధులు లేక పోవడంతో జిసిసి కార్యకలపాలు నలిచిపోయినట్లు సంఘాల నేతలు వాపోతున్నారు. కార్పోరేషన్ మనుడగ సాగాలంటే ఎంత లేదన్నా కనీసం రూ.30 కోట్లు అవరం అవుతాయంటున్నారు. రానున్న బడ్జెట్ సమావేశాల్లో అయినా నిధులు కేటాయిస్తారనే ఆశతో ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్దం చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారని వారు అంటున్నారు. నిధుల కొరత కారణంగా గత సంవత్సరం నుంచి ఉత్పత్తుల సేకరణ కూడా నిలిచిపోయిందని,కేవలం సబ్బులు తయారు చేస్తున్న ప్రక్రియ మాత్రమే నడుస్తుందని వాటివని కూడా మార్కెట్‌లో విక్రయిచడం లేదని చెబుతున్నారు. ఆ సబ్బులను కేవలం ప్రభుత్వ హాస్టళ్ళకు మాత్రమే పంపిణి చేస్తున్నట్లు వారు చెబుతున్నారు. దాంతో ఆదాయం కూడా అంతంత మాత్రంగానే వస్తుందంటున్నారు. జిసిసిలో పనిచేస్తున్న సుమారు 300 మంది సిబ్బందికి కూడా వేతనాలు ఇచ్చేందుకు కూడా నిధులు లేవంటున్నారు. ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని జిసిసి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు. దీని మనగడ కోసం ప్రత్యామ్నాయ ప్రయత్నాలు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

